
# వాహిని

తెలుగు అసోసియేషన్ సిడ్నీ

సంపుటి 23 సంచిక 98 జనవరి 2017

పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి



**Vahini**

Newsletter of Telugu Association Inc., Sydney published in

*Telugu*,

The second largest language spoken in India

## విషయ సూచిక

తొలి పలుకు – ప్రియ జూలూరు ........................................................................................ 2

సెక్రెటరీ రిపోర్ట్ – వాణి మోటమర్రి ........................................................................................ 3

### కథలు

ఒక ఉదయం – రాజా తల్లాప్రగడ ........................................................................................ 4

ఆణి ముత్యాలు – వెంకట లక్ష్మి మలపాక ........................................................................................ 5

భామనే, సత్యభామనే! – మల్లికార్జున రావు రాచకొండ ........................................................................................ 6

ఘల్లు ఘల్లు గజ్జెల సింగారమే! – పుణ్యవతి పాటూరి ........................................................................................ 10

తెలుగు బడి వార్షికోత్సవం – మల్లికార్జున రావు రాచకొండ ........................................................................................ 12

క్యాలెండర్ ........................................................................................ 18

### రాజ భాష

సంస్కృతం నేర్చుకుందాం – నాగజ్యోతి లొల్ల ........................................................................................ 17

### జనవరి నెల ప్రత్యేక దినములు

13 భోగి 14 సంక్రాంతి 15 కనుమ

### విజ్ఞప్తి

మీ శీర్షికలు, వాణిజ్య ప్రకటనలు వాహిని పత్రికలో ప్రచురించడానికి, ప్రియ జూలూరుని vahini@sydneytelugu.org ద్వారా సంప్రదించగలరు. మీ ప్రచురణలు ప్రతి నెల 15వ తారీఖు లోపల పంపవలసినదిగా విజ్ఞప్తి. మీ రచనలతో పాటు ధ్రువీకరణ పత్రము, వాహినిలో ప్రచురించుటకు అంగీకార పత్రము జతపరచగలరు.

Disclaimer: It may be that this magazine uses some feely available content and material from web purely for informative purposes.

# వాహిని

తెలుగు అసోసియేషన్ ఇంక్. సిడ్నీ, మాస పత్రిక

PO Box 1382 Parramatta NSW 2124, Australia

email: vahini@sydneytelugu.org

| ఎడిటర్ | అసోసియేట్ ఎడిటర్ | వెబ్ అడ్మిన్ |
|---|---|---|
| ప్రియ జూలూరు | - | అపర్ణ సుసర్ల |

## *తొలిపలుకు*

వాహిని పాఠకులకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు. బంధుమిత్ర సపరివారంగా ఈ సెలవు దినాలను ఆనందోత్సాహాలతో గడిపారని ఆశిస్తున్నాను. కొత్త కొత్త విహార స్థలాలను వెతికి సరదాగా సందడిగా సముద్ర తీరాలకి, గోశాలలకి, పళ్ళ తోటలకి, దేశీ విదేశీ యాత్రలకి అంటూ రకరకాల చోట్లనుంచి తాము తీసిన ఫోటోలను సాంఘిక మాధ్యమాల ద్వారా సన్నిహితులతో పంచుకుంటూ ఉల్లాసంగా గడిపేసారు కదా!

ఈ సాంఘిక మాధ్యమాల ద్వారా జరుగుతున్న మంచి చెడుల గురించి ఆలోచిస్తే ఎప్పుడు ఎదో ఒక సంఘర్షణే. వీటి వల్ల దూరంగా వున్న మనుషులు దగ్గరవుతున్నారు. ఇందులో ఎటువంటి సందేహం లేదు. కానీ పక్కన కూర్చున్న వారితో కబుర్లు చెప్పకుండా పక్క దేశంలో ఉన్నవారితో జోకులు వేస్తూ వారిలో వారే నవ్వుకునే వారిని చూస్తే అనిపిస్తుంది దూరంగా ఉన్నవారి దగ్గర చేరడానికి దగ్గరగా ఉన్నవారిని దూరం చేసుకుంటున్నామేమో అని...

ఇది ఒక రకం అవస్థ అయితే నాకీ మధ్య వేరే పరిస్థితి ఎదురయింది. facebook పోస్ట్ లు చూస్తుంటే ఎవరో ఆవేశంగా వెళ్ళబుచ్చిన ఆక్రోశం చదివా. దాని సారంశం ఏమంటే, ఎవరో ఎక్కడో తమకు వున్న స్వతంత్రాన్ని దుర్వినియోగం చేస్తూ విపరీత ఆలోచనలతో facebook లో ప్రచురించిన ఒక పోస్ట్ గురించి. చివరలో ఆ పోస్ట్ లింక్ కూడా పోస్ట్ చేసారు. ఆ పోస్ట్ ఈ సాంఘిక మాధ్యమాల ద్వారా ఎంతో మందికి చేరుతోందని వాపోయారు. దీనిని మనమంతా కలసి ఖండించాలని, ఇలాంటి ప్రవర్తన చెల్లదని చాటి చెప్పాలని నొక్కి వక్కాణించారు. ఇది చదివాక నాకు అనిపించింది. అంతా బానే వుంది, కానీ ఈ అభ్యంతరకరమైన పోస్ట్ నా వరకు వచ్చింది వీరి ఆక్రోశం చదివాకే. వేరే రకంగా నాకు ఈ పోస్ట్ చదివే అవకాశమే లేదు. నాలాంటి వాళ్ళు ఇంకెందరో. వీరి ఆలోచనతో, సూచనతో నేను ఏకీభవిస్తాను కానీ ఎంచుకున్న పద్ధతి సరైనదేనా అని నా సందేహం.

ఏది ఏమైనా ఈ ఇంటర్నెట్, సోషల్ మీడియా లేకపోతే పిల్లలని మనతో పాటు ఇంట్లోంచి బయటకు తీసుకురావడం బ్రహ్మ తరం కూడా కాదేమో. కనక ప్రస్తుత పరిస్థితులలో నాకు ఈ మధ్యమాలతో పెద్దగా తంటా లేదు. మరి మీరేమంటారు?

వాహిని పాఠకులకు సంక్రాంతి శుభాకాంక్షలు!!!

- మీ ప్రియ జూలూరు

### ఎక్జిక్యుటివ్ కమిటీ


ప్రెసిడెంట్: శ్రీనివాసరావు కూచి
0413 362 797


వైస్ ప్రెసిడెంట్: మధు బైరెడ్డి
0425 209 397


సెక్రెటరీ: వాణీ మోటమఱ్ఱి
0418 184 111


ట్రెసరర్: శ్రీని పిల్లమఱ్ఱి
0452 025 666


కమిటీ మెంబర్: లక్ష్మి దంతుర్తి
0425 922 259


కమిటీ మెంబర్: రమేష్ మన్నె
0401 507 409


కమిటీ మెంబర్: సుబ్బారావు ఇమ్మాన్ని 0433 604 435

### సబ్ కమిటీలు



వాణి కన్వీనర్ : సారధి మోటమఱ్ఱి
0430 002 130


వాహిని ఎడిటర్: ప్రియ జూలూరు
0403 110 772


తెలుగు స్కూల్ కోఆర్డినేటర్
మల్లిక్ రాచకొండ - 0431 680 092


వనితా మండలి కోఆర్డినేటర్
శోభ వెన్నలకంటి - 8901 3636


వెబ్ అడ్మిన్ : అపర్ణ సుసర్ల
0400 031 546


సిడ్నీ తెలుగు సీనియర్స్ కోఆర్డినేటర్
- రవి సీతంరాజు

### UIA మెంబర్స్


ప్రస్తుతం ఖాళీ

ప్రస్తుతం ఖాళీ

### ఫైనాన్షియల్ అడ్వైసరి కమిటీ


మూర్తి పోతుకూచి


శ్రీనాథ్ ఖండవల్లి


సుందరం రాచకొండ


పబ్లిక్ ఆఫీసర్
రవి సీతంరాజు

# SECRETARY REPORT

Dear respected STA members,

Wish you all Happy and Prosperous New Year. Hope you had a great holiday break and enjoyed the time with family & friends.

As mentioned in the Dec'16 report, Telugu Badi Annual Day event took place on 11th Dec 16 with over 200 people in attendance at South Strathfield Public School. Festive mood spread around the school hall with cheerful voices and colourful dresses. Chief Guest Mr. Albert Vella of FCLS accompanied by his wife addressed the gathering and appreciated our efforts in promoting the language. Ms. Sravya Abbineni represented Ms. Jodi McKay MP, Member for Strathfield in congratulating the students and administration. More details are covered by Mr. Mallik Rachakonda, Convener, Telugu Language Schools, STA in his article "తెలుగు బడి వార్షికోత్సవం". Congratulations to all Telugu Teachers, Administrators, Volunteers and Convener for bringing all 4 schools together and presenting wonderful performances.

The New Year started with yet another event. On 2nd January, STA has organised a Meet & Greet session with Dr. Afsar and to listen to his talk on 'ఇంటి నించి ప్రవాసం దాకా...మన భాష, మన సాహిత్యం!' from 2 to 5pm at Thornleigh Community Centre. Dr. Afsar is a Celebrated Poet and Faculty of the University of Pennsylvania, Philadelphia, USA. This talk was Followed by, Dr Venkata Vutukuri's brief presentation of his research on Telugu Film Songs - Lyricists.

Let's welcome the following New Life Members into the Association who have joined us in Dec 16.

- Sri. Madadi Rathnaker Reddy
- Sri. Vithal Maddala

Before signing off, please note the following events. More details will be published in the coming weeks.

- Telugu Badi Orientation Day – Early Feb 17. All interested Parents, please contact Sri. Mallik Rachakonda.
- Ugadi Celebrations – Saturday, 1st April 17 @ Bahai Centre, 107 Derby Street, Silverwater, NSW-2128

Wishing you all a great start to the New Year and Happy Sankranti.

With Best Regards,

Vani Motamarri

Secretary - Telugu Association Inc. Sydney

E: Secretary@sydneytelugu.org

M: 0418 184 111

# ఒక ఉదయం

*రచన : **శ్రీమతి రాజా తల్లాప్రగడ***



కార్తీక మాసం – ఒక ఉదయం - కేదార్ఘాట్ గంగ ఒడ్డున
చిరు అలలపై సూర్యకిరణాల ప్రసరణ
తిలకిస్తూ స్ఫురించిన స్పందన మాటల్లో చెపితే

తెలిమంచు తెరల చాటుగ
ఉదయభానుని తొలి కిరణాల తళతళ
ప్రశాంత గంగమ్మ ప్రవాహ స్రవంతిపై
వజ్రాలుపొదిగిన స్వర్ణకంకణంలా
ప్రత్యక్షదేవుడు పరోక్షంగా చేసే సత్కారంలా
చక్కని ప్రకృతి అందానికి ప్రణమిల్లగా

మరోపక్క భక్తి పారవశ్యంతో
యాత్రీకులు ఆచరించే పవిత్ర స్నానాలు
దూప దీప నైవేద్య హారతులూ
ఆర్తితో పసుపూ కుంకుమార్పణలూ
విశ్వనాధాది దేవతా దర్శనాలు
వెరసి
కాశీ సందర్శనం ముక్తికి సోపానం
ఓం నమః శివాయః

తెలుగు వాణి వ్యాపార ప్రకటనలకి కాని, ప్రోగ్రాం గురించి మీ అభిప్రాయాన్ని కాని, తెలుగు వాణి లో పాల్గొనడానికి కాని తెలుగు వాణి కన్వీనర్ సారధి మోటమర్రి గారిని 0430 022 130 మీద గాని లేదా email vani@sydneytelugu.org ద్వారా గాని సంప్రదించండి. మీరు తెలుగు వాణిని రేడియో 98.5FM ద్వారా ప్రతి శనివారము 8:30AM నుంచి 10:30AM(AEST) వరకు వినవచ్చును. అలాగే ప్రపంచంలో ఉన్న సిడ్నీ తెలుగు వాణి శ్రోతలు ఆ సమయంలో http://www.2000fm.com/ ద్వారా వినవచ్చును.

# ఆణి ముత్యాలు

*సేకరణ :* ***శ్రీమతి వెంకట లక్ష్మి మలపాక***

'కార్యానురూపః ప్రయత్నః'

పనికి తగిన ప్రయత్నము

'పాత్రానురూపం దానమ్'

పాత్రతకు తగిన దానము

'వయోఽనురూపో వేషః'

వయసుకు తగిన వేషము  ఉండవలెను

నాస్త్యవమాన భయం అనార్యస్య'

అనార్యునికి (నీచునికి) అవమాన భయము లేదు.

'న చేతనవతాం వృత్తిభయమ్'

మేధావులకు జీవనోపాధి భయము లేదు.

'న జితేంద్రియాణాం విషయ భయమ్'

జితేంద్రియులకు విషయ సుఖముల భయము లేదు.

'న కృతార్థానాం మరణ భయమ్'

తృప్తి గల వారికి మరణ భయము లేదు.

ॐ

# భామనే, సత్యభామనే!

*రచన : **మల్లికార్జున రావు రాచకొండ***

సుందరి పేరుకు తగ్గట్టుగా చాలా అందంగా ఉంటుంది. తెల్లటి మేని రంగు, చందమామలా గుండ్రటి ముఖం, ఎఱ్ఱటి పెదిమెలు, విచ్చుకున్న కలువ రేకుల్లాంటి కళ్ళు, నల్లటి పొడవైన జడ, వాటికి తగ్గట్టుగా సమమైన సన్నని నడుము, అంగ సౌష్టవం. కాలేజీ లో అందరూ “క్వీన్ ఆఫ్ రోజస్” గా ప్రతి సంవత్సరం ఎంపికచేశారు. ఇంక తన వెనక తిరిగే రోమియోల మాట వేరే చెప్పనక్కరలేదు.

కాలేజీలో తనకున్న ఆరాధనకి మురిసిపోతూ తన భావిష్యత్తు గురించి ఎన్నో ఊహించుకునేది సుందరి. తను జీవితంలో పెద్ద ఎత్తుకు ఎదగాలని, ఒక ఉన్నత స్థాయి ఉద్యోగిని కట్టుకుని కార్లలో క్లబ్బులకు, సినిమాలకు, షికార్లకు, పార్టీలకు వెళ్లాలని, పెద్ద బంగాళాలో నివసించాలని, నౌకార్లపై యాజమాయిషీ చెలాయించాలని ఇలా ఎన్నెన్నో కలలు కనేది.

సుందరి తండ్రి ఒక సామాన్య కుటుంబీకుడు. అవూళ్ళోనే ఫ్యాక్టరీలో ఒక చిన్న ఉద్యోగి. వెనకాల ఆస్థులూ పాస్థులూ ఏమీలేవు.  మనిషి మర్యాదస్తుడు. పై చదువులకి సుందరిని ఏ హైదరాబాదో విశాఖపట్నమో పంపించి చదివించడానికి స్థోమత లేక డిగ్రీ తోనే ఆపేశారు ఆమె చదువును. ఎలాగా డిగ్రీ అయ్యిందిగదా, ఇంక పెళ్ళి చేసేస్తే సరిపోతుందని వాళ్ళమ్మ సంబంధాలు చూడడం మొదలెట్టింది. ఈరోజుల్లో పెళ్లి కూతురు కనీసం ఇంజనీరింగయినా చదవాలి, మామూలు డిగ్రీ ఎందుకూ పనికిరాదని చాలా సంబంధాలు గడప కూడా తొక్కలేదు. పెద్ద కట్నాలిచ్చి ఏ ఆమెరికా సంబంధమో తేడానికి తండ్రి దగ్గర డబ్బులేదు.

ఈ పరిస్థితి గమనించిన పక్కింటావిడ తన వేలువిడిచిన అన్నగారి కొడుకు హైడరాబాద్ లో గవర్నమెంటు ఉద్యోగం యల్ డీ సీ గా చేస్తున్నాడని, మనిషి చూడడానికి బాగుంటాడని, బుద్ధిమంతుడని, ఈడూ జోడు కుదురుతుందని, పైగా కట్నం కూడా అక్కరలేదు ఉభయఖర్చులు భరిస్తే చాలని సలహా యిచ్చింది. వారున్న పరిస్థితికి ఈసంబంధం సరియైనదేనని నిర్ణయించి పెళ్లి చూపులు ఏర్పాటుకి ఒప్పుకుని, ఈ విషయం సుందరికి నచ్చజెప్పారు.

“ఊహలు ఊళ్ళేలదామనుకుంటే కర్మ గాడిదల్ని కాయాలంటోంది” అనుకొని పరి పరి విధాల ఆలోచించి, వేరే గత్యంతరం లేక, ఈ పల్లెటూరు కన్నా హైదరాబాదే వెయ్యి రెట్లు నయమని ఎలాగో విధికి రాజీ పడింది సుందరి.





పెళ్ళయ్యాక కొత్తగా అద్దెకు తీసుకున్న ఫ్లాట్ లో కాపురం పెట్టారు సుందరీ, భర్తా. ఇంట్లో పనిమనిషి, ఇస్త్రీకి చాకలమ్మాయి సహాయంతో అంత ఎక్కువ పనిలేకుండా, తరచూ షికార్లు, సినిమాలు, హోటళ్ళతో బాగానే సాగుతోంది కాలం.

ఒకరోజు సాయంత్రం తన భర్త ఉత్సాహంతో ఆఫీసు నుంచి వచ్చి "సుందరీ! మనకి మా బాస్ నుంచి ఆహ్వానం వచ్చింది. ఆయనకు ప్రమోషన్ మీద ఢిల్లీ ట్రాన్స్‌ఫర్ అయింది. ఆ సందర్భంగా ఆయన ఫైవ్ స్టార్ హోటల్ లో పార్టీ ఇస్తున్నారు. మా అందరినీ ఫామిలీస్ తో సహా రమ్మని మరీ మరీ చెప్పారు. వచ్చే ఆదివారమే పార్టీ" అని ఇన్విటేషన్ కార్డ్ ఆమె చేతికందించాడు. అది చదివి సుందరి నిరాశగా పెదవి విరిచి పక్కన పాడేసింది. "ఏం? పార్టీ కి రావడం ఇష్టంలేదా?" అనడిగాడు. "అదికాదండి, అంత పెద్ద హోటల్ లో పార్టీకి వెళ్లాలంటే సరియైన మంచి చీరుండాలిగా" అంది. "నీ పెళ్లి చీరలున్నాయిగా మంచివి" అన్నాడు అమాయకంగా. "అవా! అవి ఇన్నాళ్లూ కట్టి కట్టి, ఉతికి ఉతికి రంగు వెలిసిపోయాయి" అంది.

ఇంతకాలానికి ఖరీదైన పార్టీకి వెళ్ళే అవకాశం వచ్చింది. జారవిడుచుకోడం ఇష్టంలేదు పాపం భర్తకి. ఆలా అని ఒక్కడు వెళ్ళడమూ ఇష్టం లేదు. మరేలా! ఆలోచించాడు. తను స్కూటర్ కొనడానికి కట్టిన చీటీ గుర్తొచ్చింది. మరునాడు 5000 రూపాయలకు చీటి పాడి డబ్బు తీసుకొచ్చి భార్యకి చీర కొనుక్కోమని ఇచ్చాడు. దాంతో చీరా జాకెట్టు కొనుక్కుంది సుందరి.

ఆదివారం రానే వచ్చింది. కొత్త చీర కట్టుకుని మళ్ళీ పెదవి విరిచింది సుందరి. "ఇప్పుడేమైంది?" అనడిగాడు భర్త. "కాదండి, ఇంత మంచి చీరమీద పెట్టుకుందుకు ఒక్క నగేనా లేదు" అంది. "మన పక్క వాటా శ్రీలక్ష్మి నీకు మంచి స్నేహితురాలు కదా, ఏదయినా ఒక నగ అరువివ్వమని అడుగు" అని సలహా ఇచ్చాడు. ఈ సలహా బాగానే ఉందని. కొంత ఆత్మాభిమానాన్ని దిగమింగుకుని శ్రీలక్ష్మిని అప్పడిగింది ఓ నగ. శ్రీలక్ష్మి తన బంగారు నగలన్నీ చూపించింది కావలసింది తీసుకోమంటూ. ఇవేమీ తన కొత్త చీరమీద మ్యాచ్ కావటంలేదు. ఇది గమనించి శ్రీలక్ష్మి కొంచెం సందేహిస్తూ పడక గది లోకి వెళ్ళి ఇంకొక జ్యూవెల్రీ బాక్స్ తీసుకొచ్చింది. అది తెరిచి చూడగానే అందులోని రాళ్ళ నెక్లెస్ ఎంతో అందంగా, తన చీరకు మ్యాచ్ అయ్యేలా ఉందనిపించిది సుందరి కి. పార్టీ అయిన వెంటనే వాపస్ ఇస్తానని చెప్పి జ్యూవెల్రీ బాక్స్ తీసుకు వెళ్ళింది సుందరి సంతోషంగా.

స్వతహాగా అందమైనది, పైగా వంగ పండు రంగు సిల్క్ చీరె దానిపై ధగ ధగా లాడే రాళ్ళ నెక్లెస్, దుద్దులు సుందరి అందాన్ని ద్విగుణీకృతం చేశాయి. పార్టీలో అందరూ ఆమెను పరిచయం చేసుకునేందుకు ప్రయత్నించారు. బాస్,

www.indausimmigration.com
INDAUS IMMIGRATION
Immigration Professionals....Since 2003

ఆయన భార్య తనని వాళ్ళ టేబల్ మీద కూర్చోమన్నారు భోజనానికి. మిగతా ఆడవాళ్ళ అసూయ వాళ్ల ముఖాల మీదే కనపడింది. తన భర్త కొలీగ్స్ తనని "యు ఆర్ ఏ లక్కీ ఫెలో" అని అభినందించడం కూడా చెవిన పడింది సుందరికి. సాయంత్రం మంచి భోజనం, డ్రింక్స్, ఐస్క్రీంస్, డాన్స్ మ్యూజిక్ మొదలైన వాటితో ఎంతో ఉత్సాహంగా గడిచిపోయింది. రాత్రి రెండయింది. ఇంక ఇంటికి వెడదామని బయలుదేరారు సుందరి, భర్తా.

బయట రోడ్ మీద ఆటోలేమీ కనబడలేదు. మైన్ క్రాస్ రోడ్ దాకా వెడితే దొరకొచ్చని చీకట్లో నడిచారు. అక్కడో ఆటో వాడు వెనక సీట్ లో ముడుచుకు పడుకున్నాడు. వాణ్ని లేపి ఇంటికి బేరమాడుకుని మూడు గంటలకి ఇల్లు చేరుకున్నారు.

సుందరి చీర మార్చుకుని నెక్లెస్ తీద్దామని మెడమీద చెయ్యి వేసింది. చేతికి తగల లేదు. అద్దంలోకి చూసింది. కంటికి కనబడలేదు. "ఏమండోయి!" అని ఒక గావు కేక వేసింది. "ఏ మయ్యింది?" అంటూ తొట్రు పడుతూ వచ్చాడు భర్త. "నెక్లెస్ కనపడటం లేదు" అంది భయంగా. ఇద్దరూ ఆదరా బాదరా చీర మడతలన్నీ విప్పి, దులిపి వెతికారు. చుట్టు పక్కలా వెతికారు. కనబడలేదు. తన ఫాంట్ జేబులో కూడా వెదికాడు అదుర్దాలో!

"పార్టీలో పడిపోయిందా"? అడిగాడు భర్త.

"లేదండీ, చీకట్లో ఆటోకి నడిచినప్పుడు చీరకొంగుతో కనపడకుండా కప్పాను".

ఐతే అది ఆటో లోనో ఇంట్లోకొచ్చేటప్పుడో పడుంటుందని, వెతికొస్తానంటూ టార్చ్ తీసుకుని వెళ్ళాడు భర్త. తిరిగి తిరిగి ఉదయం 7 గంటలకి కాళ్ళీడుచుకుంటూ వచ్చాడు.

"దొరికిందా?" అడిగింది సుందరి ఆశగా.

"లేదు. ఆటో గురించి చూశాను, కనబడలేదు. ఎందుకైనా మంచిదని హోటల్ లో కూడా అడిగి వచ్చాను. ప్రయోజనం లేకపోయింది".

ఏమీ చేసేదిలేక "ఎరువు సొమ్ము బరువు చేటన్నారు" ఇదేకాబోలు. పరువు నిలబెట్టుకోవాలంటే అలాంటిదే కొత్తది కొనివ్వాలని నిర్ణయించుకున్నారు ఇద్దరూ. ఎదురుగా బోసిగా పడున్న బాక్స్ కనిపించింది. దానిమీద షాప్ పేరుంది. మధ్యాహ్నం ఆ షాప్ కి వెళ్లారు. అది కేవలం బాక్స్ లు తయారుచేసే కంపెనీ తాలూకు షాప్. ఆ షాప్ మేనేజర్ వీళ్ళ కథ విని వాళ్ళు సప్లయ్ చేసే జ్యూవెల్రీ షాప్ ల లిస్ట్ ఇచ్చాడు. అది తీసుకుని అన్నీ జ్యూవెల్రీ షాప్ లు తిరగడం మొదలెట్టారు. తిరాగ్గా తిరాగ్గా మూడోరోజుని ఒక షాప్ లో అలాంటి రాళ్ళ నెక్లెస్ కనిపించింది. ధర ఎంతని అడిగితే 60 వేల రూపాయలన్నారు. గుండె గతుక్కుమంది ఇద్దరికీ.



డబ్బు కన్నా పరువు ముఖ్యమని తలైనా తాకట్టు పెడతానని అన్నాడు భర్త. మరునాడు తన క్రెడిట్ కార్డ్ మీద కొంత, చేబదుళ్లు కొంత అ మిగతా డబ్బుకి పీ యఫ్ మీద మరికొంత అప్పులు చేశాడు. ఆ డబ్బుతో రాళ్ళ నెక్లెస్ కొన్నారు. జ్యువెల్రీ బాక్స్ తో సహా కొత్త నెక్లెస్ ని శ్రీలక్ష్మికి అందించింది సుందరి రెండు వారాల తర్వాత. ఇన్ని రోజులు ఆలశ్యమైనందుకు ఏమీ అనుకోవద్దని మరీ మరీ చెప్పి వచ్చింది.

అప్పులు తీర్చడానికి యుద్ధ ప్రతిపత్తిలో ప్రణాళికలు వేశారు. అద్దె తక్కువగా ఉన్న ఇంకో దూరపు సబర్బ్ కి మకాం మార్చారు, పనిమనిషిని పెట్టుకోలేదు, అన్నీ పనులు తనే చేసుకుంటోంది సుందరి. భర్త కూడా సైకిల్ మీదే ఆఫీసుకి వెళ్లివస్తున్నాడు దూరమైనా సరే. సినిమాలు, షికార్లు అన్నీ బంద్. నాలుగు సంవత్సరాలు పట్టింది అప్పులన్నీ తీరడానికి. అప్పుల బెంగతో వాళ్ళిద్దరు ఎంతో సన్నగిల్లి పోయారు, వాళ్ళ ముఖాల్లో ఉత్సాహం చచ్చిపోయింది. ఇప్పటికీ హమ్మయ్య అనుకోగలిగారు.

ఒకరోజు సుందరి బజారుకి వెళ్లింది. అక్కడ బట్టల షాప్ దగ్గర శ్రీలక్ష్మి కనపడింది. "హాల్లో శ్రీలక్ష్మి" అని పలకరించింది. రూపు మారిపోవడం మూలాన, ఇన్నాళ్ళుగా చూడక పోవడం మూలాన గుర్తు పట్టలేదు. "మీరెవరో గుర్తురావడంలేదు" అంది శ్రీలక్ష్మి.

"నేను, సుందరిని. మీ పక్క వాటాలో ఉండేవాళ్లం" అని గుర్తుచేసింది.

"అదేమిటి గుర్తు పట్టలేనంతగా మారిపోయావ్. ఏమయింది? కాఫీ తాగుతూ మాట్లాడుకుందాం రా " అంటూ కాఫీ డే లోకి తీసుకువెళ్ళింది.

ఈ నాలుగు సంవత్సరాలుగా పడిన యాతన ఆమెతో చెబితే మనసు తేలిక పడుతుందని జరిగిన విషయమంతా పూస గుచ్చినట్టు చెప్పింది సుందరి.

అదంతా విన్న శ్రీలక్ష్మి "ఏమిటి? ఆ ఐదువందల రూపాయల గిల్ట్ నెక్లెస్ కి ఇంత కష్టపడ్డారా !" అని విస్తుపోయింది బాధతో.

Belhaven Manor
a function lounge
82 Station Street,
Wentworthville-2145
Ph : 02 9631 9000
M : 0415 129 999, 0403 437 683
e-mail : YourBelhaven@gmail.com
web : www.belhavenmanor.com.au

# ఘల్లు ఘల్లు గజ్జెల సింగారమే!

*రచన : **పుణ్యవతి పాటూరి***

ఈ సారి దీపావళి పండుగని సాంప్రదాయ బద్ధంగా ఎలా జరుపుకోవాలి అన్న ప్రశ్న వచ్చినప్పుడు దేశానికి దూరంగా వచ్చిన మనకు దగ్గర్లో లేనిది ఏముంది, కలిసి మెలిసి సంతోషం పంచుకునే నిండు మనసులు, స్నేహంని అపురూపంగా గుండెల్లో దాచుకున్న మెండు చిరునవ్వులు, సాంప్రదాయ కళలని కాలికి మువ్వలుగా, కమ్మని రాగాలుగా రంగరించి అందించే వారికీ వారే సాటైనా గురువులు ఉంటే నేర్వగరాని విద్యలు కలవే ముద్దారగా నేర్పించినన్ అని సవాల్ అంటే సవాల్ గ నేర్చుకొనే ఏకలవ్య శిష్యులు కూడా వున్నారు. ఇవన్నీ ఇలా అందమైన కలబోతగా వుండబట్టీ సిడ్నీ నగరంలో కూడా కూచిపూడి, భారతనాట్యం వంటి కళారీతులు మొగ్గ తొడగటమే కాదు పూర్తిగా వికసించి కళా పరిమళాలు వెదజల్లుతున్నాయి. తెలుగు నాట సాంప్రదాయ కళలకే కాదు పామరుడి పాటైన జానపదానికి కూడా పెద్ద పీట వేశారు ప్రజలు, మనసు స్పందిస్తే విద్యతో భాషతో పనిలేదు భావప్రకటనకి ఆలా ఛందస్సుకి లొంగకుండా, లఘువులతో, గురువులతో రాజి పడకుండా అలవోకగ అందరి మనసులోకి దూసుకుపోయే కమ్మని భావమే జానపదం.

అలనాటి జనుల పదమైన జానపదానికి జానాదారణ అంతంతమాత్రమే అయిపోయింది. గట్టిగ నిజం మాట్లాడుకోవాలి అంటే ఆదరణ గాఢ నిద్ర పోతోంది. అందుకే ఈ సారి దీపావళికి తెలుగు పటాసులు కాలుస్తూ, మీ, మా, మన, గుండెల్లో నిద్రపోతున్న జానపదాన్ని ఒక్కసారి నిద్ర లేపుదామా అన్న సునీత కర్లపూడి ఆలోచన మహా బాగా నచ్చి పిల్లలు, పెద్దలు కలిసికట్టుగా చేసిన చిన్న పెద్ద ప్రయత్నమే ఘల్లు, ఘల్లు గజ్జెల సింగారమే జానపద నాట్య ప్రక్రియ.

పిల్లలందరూ ఐదు వారాలకు పైగా సమయాన్ని కేటాయించి శ్రద్ధగ నేర్చుకుని, వారి తల్లితండ్రులు అంతకంటే శ్రద్ధగా వారిని తీసుకువచ్చి దింపి, సలహాలు, సంప్రదింపులు జరిపి, విలువైన సూచనలు అందించి ఆ చిన్నారి చిరునవ్వులతో, ఘల్లుమన్న వెండి మువ్వలతో రంగస్థలానికి ఇంద్రధనస్సుని తీసుకువచ్చారు. ఇంద్రధనస్సు ఆకాశమంత నిండినట్టు ఆ చిరుమువ్వల ఘల్లుమనగానే కూర్చుని చుసిన ప్రతి గుండె ఝల్లుమంది. అరే ఇది జానపదం సుమీ, చూసి చాన్నాళ్లయింది అని ముందు గుర్తువచ్చింది తరువాత అందరి పెదవుల మీద పెద్ద మందహాసమయ్యి చిన్ననాటి జ్ఞాపకంగ నిద్రలేచి వచ్చింది. జానపదం నిద్ర లేచి వచ్చింది. చూస్తున్న వారికీ హుషారు మనస్సుల్లోకే కాదండోయి చేతుల్లోక్కూడా వచ్చేసింది. ఇంకేం అది చప్పట్లుగా మారి చిన్నారుల మీద ఆశీర్వాదాల విరిజల్లు కురిపించింది.

ఆ జల్లులో తడిసిన నాకు భమిడిపాటి రాధాకృష్ణ గారు అన్న మాట గుర్తుకువచ్చింది .....

"కొట్టండోయ్ చప్పట్లు కొట్టండోయ్, కళాకారుడికి అవే గదా పంచభక్ష్య పరమాన్నాలు"






Oliver Hume is one of Australia's most reputable residential property funds and real estate services groups. For over 60 years, we have helped countless owner-occupiers and investors achieve their property and investment goals. Our rigorous property research process takes the guesswork out of buying property. By analysing the history, demographics and emerging trends in the market, we provide you with the knowledge and insight to make the best property investment decisions.

LAND FROM $135,000* AT EYNESBURY!

EXCLUSIVE to Sydney Telugu Members $5,000 off the sale price!

Hurry this offer won't last long,

call Nick today to find out more at 03 9684 8175

email eynesbury@oliverhume.com.au

web www.eynesbury.com.au

# తెలుగు బడి వార్షికోత్సవం

*రచన : **మల్లిక్ రాచకొండ***

తెలుగు బడులు రమారమి తెలుగు అసోసియేషన్ మొదలైనప్పటి నుండి (1993) జరుగుతూనే ఉన్నాయి. అనేకమంది పిల్లలు, టీచర్లు, తలిదండ్రుల సహకారంతో, అన్ని ఒడుదుడుకులకు వొడ్డి, తెలుగు పిల్లలకి మన భాష అందించాలనే ఆశయాన్ని మీ అసోసియేషన్ కొనసాగిస్తూనే ఉంది.

ఈ సంవత్సరం, 2016 లో ఇప్పటివరకు అత్యధిక సంఖ్యలో, 65 మంది పిల్లతో, ఆరుగురు టీచర్లతో, అనేక స్వచ్ఛంద సేవకుల సాయంతో నాలుగు బడులలో తెలుగు నేర్పబడుతోంది. అటువంటి ఉత్సాహాన్ని గుర్తిస్తూ, పిల్లలని మరింత ప్రోత్సాహించాలనే ఉద్దేశ్యంతో మన అసోసియేషన్ తెలుగు బడి వార్షికోత్సవాలు Strathfield South PS అసెంబ్లీ హాల్ లో డిశంబర్ 11, 2016 న జరపాలని నిర్ణయించింది.

వార్షికోత్సవం జరపడానికి శ్రీమతి భారతి పరసు, Badi Operations, అనేకమంది చిన్నారుల తలిదండ్రులు, టీచర్ల సహాయంతో నడుంకట్టారు. ఆ నాటి కార్యక్రమాలు రూపొందించడమే కాక, ఈ కార్యక్రమానికి సూత్రధారిగా కూడా ఆమె వ్యవహరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ అల్బర్ట్ వెల్లా OAM, President, NSW Federation of Community Language Schools సతీ సమేతంగా విచ్చేసారు. అలాగే Ms Jodi McKay MP, Member for Strathfield తరఫున కుమారి శ్రావ్య అబ్బినేని విచ్చేసారు.

Swagath
Biryani House
46 Station Street
Wentworthville NSW 2145
Australia
Phone: (02) 8810 6690



శ్రీ అల్బర్ట్ పెల్లా, శ్రీ మల్లిక్ రాచకొండ గార్లు దీప ప్రజ్వలన చేయగా సభా కార్యక్రమం ప్రారంభమయ్యింది. Strathfield South తెలుగు బడి చిన్నారులు గణేశ, సరస్వతి ప్రార్ధనలు, మా తెలుగు తల్లి గీతం ఆలపించారు. ఆ తర్వాత పిల్లలు పెద్దలు అంతా కలిసి వందే మాతరం మరియు Australian Anthem ఆలపించారు. అసోసియేషన్ ఉపాధ్యక్షులు శ్రీ మధు బైరెడ్డి గారు సభకు ఆహ్వానం పలికారు.

తన సందేశంలో శ్రీ అల్బర్ట్ పెల్లా మన సొంత భాషను నేర్చుకోవడం యొక్క ప్రాసస్త్యాన్ని వివరించారు. సిడ్నీలో ఉన్న తెలుగు ప్రజల జనాభాకు తగ్గట్టుగా తెలుగు బడులలో పిల్లలు లేరని, ఎక్కువ మంది పిల్లలకి తెలుగు నేర్చుకునే అవకాశం అందించే బాధ్యత తలిదండ్రులదేనన్నారు. FCLS అనేక భాషల బడులకు NSW Government ఇచ్చే ఆర్ధిక నిధులు పెంచాడానికి ప్రయత్నిస్తున్నట్టుగా చెప్పారు. ఆ తరవాత మాట్లాడిన కుమారి శ్రావ్య తెలుగు బడి పిల్లల ఆసక్తిని వారి పురోగతిని అభినందించారు. అలగే టీచర్ ల సహాయ సహకారాలని కొనియాడారు.

శ్రీ మల్లిక్ రాచకొండ సిడ్నీలో తెలుగు బడుల చరిత్ర, వాటి ప్రస్తుత పరిస్థితి, పాఠ్య పుస్తకాల తయారీ, తెలుగు బడులలో టెక్నాలజీ వాడుక మొదలైన అంశాలను గురించి వివరించారు. ఇంతకుముందు పాఠాలు చెప్పిన టీచర్స్, పాత కన్వీనర్, ప్రస్తుత టీచర్స్ ని సభకు పరిచయం చేశారు.

ఆ తర్వాత గంట సేపు Pauls Magic Show పిల్లలని, పెద్దలని ఆకట్టుకుంది.

విరామ సమయంలో సభికులు అందరూ పిల్లల తలిదండ్రులు తయారుచేసిన తినుబండారాలతో పాటుగా టి, కాఫీలుతో కూడిన తేనీటి విందుని ఆస్వాదించారు.

తెలుగు బడుల మొదటి నిర్వాహకులు శ్రీ తెన్నేటి సుందరరామయ్య గారు బడి పిల్లలను, తెలుగు నేర్చుకోడంలో వారి కృషిని అభినందించి ఆశీర్వదించారు. వారు ఉదారంగా తెలుగు బడికి $100 విరాళంగా ఇచ్చారు. శ్రీ మధు బైరెడ్డి తదితరులు ఆయన్ని పుష్ప గుచ్చంతో సత్కరించారు. శ్రీ రాచకొండ మల్లిక్ వారికి “అక్షరపరిచయం” పేరిట తను వ్రాసిన రెండు తెలుగు వాచకాలను అందించారు.

విరామానంతరం అన్ని బడుల విద్యార్ధినీ విద్యార్థులు పద్యాలు, తమ ఆట పాటలతో అందరిని అలరించారు. ఇవి పిల్లలు బడిలో కేవలం పాఠాలే కాక, తెలుగు సంస్కృతికి సంబంధించిన విషయాలు ఎన్నో నేర్చుకుంటున్నారనడానికి తార్కాణంగా నిలిచాయి. వీటిని నేర్పిన టీచర్లు అభినందనీయులు.

సిడ్నీ తెలుగు అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పిల్లకు ప్రగతి పత్రాలు అందించారు. అలాగే శ్రీమతి భారతి పరసు, శ్రీ మల్లిక్ రాచకొండ, బడి టీచర్లు శ్రీమతి కవిత నాంపల్లి, శ్రీమతి ప్రసన్న వేద, శ్రీమతి దీప్తి తడిమటి, శ్రీమతి రమణి పిల్లలమర్రి, కుమారి రమ్య కొల్లూరి గార్లను పుష్ప గుచ్చాలతో సత్కరించారు. (శ్రీ శ్రీనివాస్ కంద్రు ఆ రోజు కార్యక్రమానికి రాలేకపోయారు).

మన అసోసియేషన్ కార్యదర్శి శ్రీమతి వాణీ మోటమర్రి వందన సమర్పణలో, తెలుగు అసోసియేషన్ కి ఆర్ధికంగా సహాయంచేసిన వ్యక్తులకు, వ్యాపార సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ నడిపే కార్యక్రమాల సఫలతకు మరింత సహాయ సహకారాన్ని అందించాలని సభ్యులను కోరారు.

జన గణ మన గీతంతో సభ ముగిసింది.




**Darcy Road Public School**
**Wentworthville**

Holsworthy Public School
Holsworthy






Eastwood Public School
Eastwood

Strathfield South Public School
Strathfield South



ఈ కార్యక్రమానికి సలహాలు, సహాయం అందించిన తలిదండ్రులు, టీచర్లు, పిల్లలు, మరెందరికో సిడ్నీ తెలుగు అసోసియేషన్ పేరు పేరున అభినందనలు, కృతజ్ఞతలు తెలుపుతూ, ఇటుపైన తెలుగు బడి వార్షికోత్సవాలు ప్రతి ఏటా జరుపుకోవాలని కోరుకుంటోంది.

**2016 లో తెలుగు బడుల వివరాలు**

Convener: మల్లిక్ రాచకొండ

Operations: భారతి పరసు

| Locations | Strength | Teachers |
|---|---|---|
| Eastwood | 3 | రమణి పిల్లలమర్రి |
| Holsworthy | 6 | కవిత నాంపల్లి |
| Strathfield South PS | 36 | ప్రసన్న వేద, దీప్తి తడిమటి |
| Darcy Road PS | 20 | శ్రీనివాస్ కంద్రు. రమ్య కొల్లూరి |
| **No of schools:** | **4** | **No of students: 65** |



తెలుఁగ దేల యన్న దేశంబు దెలుఁగేను

తెలుఁగు వల్లభుండఁ దెలుఁగొకండ

యెల్ల నృపులు గొలువ నెరుఁగవే బాసాడి

దేశభాషలందుఁ దెలుఁగు లెస్స

\- శ్రీ కృష్ణదేవరాయ

మీ పిల్లలకు తెలుగు నేర్పించాలనుకుంటున్నారా...

మీకు ఇదే సువర్ణావకాశము ....

సిడ్నీ తెలుగు అసోసియేషన్ వారిచే నిర్వహించబడుతున్న తెలుగు బడులు ఇప్పుడు మీ అందరి సౌకర్యార్థం నాలుగు సబర్బ్స్ లో నిర్వహించబడుతున్నాయి. ఈ తెలుగు బడులలో మీ పిల్లలకు తెలుగు వ్రాయడం, చదవడం ఆసక్తిదాయకంగా నేర్పుతారు. NSW Federation of Community Language Schools వారి సూచనల అనుసారం, ఇక్కడి పిల్లలకు సులభ రీతిలో తెలుగు నేర్పడానికి వీలుగా ప్రత్యేక పాఠ్యపుస్తకములు రూపొందించి ప్రచురణ చేసారు. ఇవి పిల్లలకు క్లాసు వర్క్ మరియు హోం వర్క్ చేయడంలో ఎంతో సహకరిస్తాయి.

మరిన్ని వివరాల కొరకు ఈమెయిలు ద్వారా teluguschool@sydneytelugu.org లేదా ec@sydneytelugu.org ను సంప్రదించండి.

| | |
|---|---|
| **Darcy Road Public School**<br>98A Darcy Rd, Wentworthville NSW 2145<br>**Teacher: Sri Srinivasa Rao Kandru**<br>✉ drteluguschool@sydneytelugu.org<br>☎ **04 70 528 222** | **Eastwood Public School**<br>Rowe St, Eastwood NSW 2122<br>**Teacher: Smt. Ramani Pillalamarri**<br>✉ ewteluguschool@sydneytelugu.org<br>☎ **04 52 319 548** |
| **Holsworthy Public School**<br>36 Infantry Parade, Holsworthy NSW 2173<br>**Teacher: Smt. Kavitha Nampalli**<br>✉ hwteluguschool@sydneytelugu.org<br>☎ **04 00 848 360** | **Strathfield South Public School**<br>457 Liverpool Road, Strathfield NSW 2135<br>**Teacher: Smt. Deepti Tadimati**<br>✉ ssteluguschool@sydneytelugu.org<br>☎ **04 10 262 212** |

కృషితో నాస్తి దుర్భిక్షం!



మన మాతృభాష మన పిల్లలకు నేర్పడానికి మన వంతు కృషి మనం చేద్దాం!!!

శ్రీ మల్లిక్ రాచకొండ, కోఆర్డినేటర్ తెలుగు స్కూల్స్

# సంస్కృతం నేర్చుకుందాం

## ॥ ప్రతిదినం సుభాషితం ॥

***సేకరణ : నాగజ్యోతి లొల్ల***

ఆత్మనః పరితోషాయ కవేః కావ్యం తథాపి తత్ ।
స్వామినో దేహలీదీపసమం అన్యోపకారకమ్ ॥

**The poetry of poets is always for their own satisfaction; however, like the light on the porch of the master's house, it is also beneficial to others. (Light from the porch illuminates the inside as well as the outside of a house.)**

| | | | |
|---|---|---|---|
| ఆత్మన్ | self | దేహలి | doorstep |
| పరితోష | satisfaction | దీప | light |
| కవి | poet | సమ | similar |
| కావ్య | poetry | అన్య | other |
| స్వామి | master | ఉపకార | favour |

**ఈక్షణం ద్విగుణం ప్రోక్తాం భాషణస్యేతి వేధసా ।**

**అక్షిణి ద్వే మనుష్యాణాం జింహ్వా త్వేకేవ నిర్మితా ॥**

**Seeing is given twice as much importance as speaking by Brahma. Man has two eyes, however, only one tongue was created.**

| | | | |
|---|---|---|---|
| ఈక్షణ | seeing | అక్షి | eye |
| ద్విగుణ | twice | ద్వే | two |
| ప్రోక్త (ప్ర + ఉక్త) | said | జింహ్వా | tongue |
| భాషణ | speaking | నిర్మిత | created |
| వేధస్ | brahmA | | |



# తెలుగు అసోసియేషన్, సిడ్నీ

## జనవరి 2017

| | | |
|---|---|---|
| Computed according to Druk Siddhantham with Chitra Paksha Ayanamsa. Tidhi and Nakshtra are finishing times and Varjyam is start and finish times in Australian Eastern Daylight Saving Time (AEDT) | **January 2017**<br><br>Sri Durmukhi Pushya<br>Su Thadiya to Magha Su Thadiya | Su – Suddha Ba – Bahula/Krishna Va – Varjyam P – Purva U – Uttara R – Raahu Kaalam Full – Thidhi or Nakshtra spread over midnight to midnight (24 hrs) & are applicable in NSW ACT VIC |

**Panchanga Kartas: Neti Sivaramakrishna Sastry (Sydney) & Karra Bhaskara Sarma (Melbourne)**

| | | | | | |
|---|---|---|---|---|---|
| **SUN**<br>R - 16:30 to 18:30 | **1**<br>**Pushyam**<br>Su Thadiya 21: 0<br>Sravanam 21:28<br>Varjyam Nil | **8**<br>Su Dasami 13:22<br>Bharani 18: 0<br>Va 4:40 to 6: 9 | **15**<br>Ba Thadiya 17: 1<br>Aslesha 4:24<br>Va 16:17 to 17:5 | **22**<br>Ba Navami 0:49<br>Visakha 16:30<br>Va 20:59 to 22:47 | **29**<br>**Magham**<br>Su Padyami 11: 7<br>Sravanam 4: 7<br>Va 8:11 to 9:49 |
| **MON**<br>R - 7:30 to 9:30 | **2**<br>Su Chavithi 21:14<br>Dhanista 22:23<br>Va 1:37 to 3:17 | **9**<br>Su Ekadasi 10:29<br>Kruthika 15:46<br>Va 4:53 to 6:20 | **16**<br>Ba Chavithi 16:37<br>Makha 4:10<br>Va 12:23 to 14: 1 | **23**<br>Ba Dasami 3:22<br>Anuradha 19:28<br>Varjyam Nil | **30**<br>Su Vidiya 10:48<br>Dhanista 4:34<br>Va 11:46 to 13:22 |
| **TUE**<br>R - 15:00 to 16:30 | **3**<br>Su Panchami 21: 5<br>Satabhisham 22:47<br>Va 5:43 to 7:20 | **10**<br>Su Dwadasi 7:25<br>Rohini 13:23<br>Va 6:11 to 7:38<br>Va 18:27 to 19:54 | **17**<br>Ba Panchami 17: 4<br>Pubba 4:49<br>Va 12:24 to 14: 5 | **24**<br>Ba Ekadasi 5:45<br>Jyesta 22: 2<br>Va 1:40 to 3:26 | **31**<br>Su Thadiya 10: 7<br>Satabhisham 4:33 Va<br>10:51 to 12:25 |
| **WED**<br>R - 12:00 to 13:30 | **4**<br>Su Shasti 20:31<br>P.Bhadra 22:45<br>Va 5:11 to 6:47 | **11**<br>Su Triodasi 4:16<br>Mrugasira 11: 4<br>Va 18:40 to 20: 7 | **18**<br>Ba Shasti 18:14<br>Uttara 6: 7<br>Va 15:12 to 16:56 | **25**<br>Ba Dwadasi 7:48<br>Moola Full<br>Va 22:29 to 0:14 | **Sydney**<br>Sun Rise Set<br>1 5:48 20:08<br>8 5:54 20:08<br>15 6:00 20:07<br>22 6:07 20:05<br>29 6:14 20:01 |
| **THU**<br>R - 13:30 to 15:00 | **5**<br>Su Sapthami 19:29<br>U.Bhadra 22:19<br>Va 8:10 to 9:45 | **●12**<br>Su Chaturdasi 1:19<br>Su Poornima 22:28<br>Arudra 8:47<br>Va 19:47 to 21:15 | **19**<br>Ba Sapthami 20: 0<br>Hasta 8: 6<br>Va 16:59 to 18:45 | **26**<br>Ba Triodasi 9:21<br>Moola 0:14<br>Va 10:34 to 12:18 | **Melbourne**<br>Sun Rise Set<br>1 6:02 20:44<br>8 6:08 20:44<br>15 6:15 20:42<br>22 6:23 20:39<br>29 6:31 20:34 |
| **FRI**<br>R - 10:30 to 12:00 | **6**<br>Su Astami 17:52<br>Revathi 21:17<br>Va 9:48 to 11:20 | **13**<br>Ba Padyami 20: 7<br>Punarvasu 6:47<br>Va 14:18 to 15:48 | **20**<br>Ba Astami 22:18<br>Chitra 10:44<br>Va 17: 0 to 18:47 | **27**<br>Ba Chaturdasi 10:26<br>P.Ashadha 2: 5<br>Va 10:30 to 12:11 | **School Holidays**<br>NSW - 1 to 05 Feb<br>VIC- 1 to 29Jan |
| **SAT**<br>R - 09:00 to 10:30 | **7**<br>Su Navami 15:49<br>Aswini 19:47<br>Va 16: 2 to 17:32 | **14**<br>Ba Vidiya 18:15<br>Pushyami 5:20<br>Va 17:38 to 19:10 | **21**<br>Ba Navami Full<br>Swathi 13:34<br>Va 19:51 to 21:38 | **●28**<br>Ba Amavasya 11: 3<br>U.Ashadha 3:20<br>Va 7:28 to 9: 7 | **Festivals**<br>13 - Bhogi<br>14 - Makara Sankranti<br>15 - Kanuma |

**bindu trikona vasu kona dasara yugmam manvasra naga dala shodasa patrayuktam |**
**vruttatrayam cha dharani sadanatrayam cha sri chakra raja vudithaha para devathayaha ||**






Apex
Dental Centre
Gentle, caring, quality dentistry
FREE
Initial
Consultation*
✓ General & preventative care
✓ Complete family care
✓ Cosmetic dentistry
✓ Gum disease and bad breath
✓ Crowns & Bridges
✓ Implants
✓ Full and partial dentures
* For non health fund members and no gap for health fund members.
We have Hindi, Telugu, Kannada, Marathi, Gujrati speaking dentists
FOUR CONVENIENT LOCATIONS
BAULKHAM HILLS
Suite 110, 10 Century Cct
Tel: 8850 4525
LIVERPOOL
Suite 4,61 Moore St
Tel: 9602 7815
QUAKERS HILL
206 Farnham Rd
Tel: 9626 5553
WENTWORTHVILLE
31/15-17 Lane St
Tel: 98964949
CALL TODAY FOR AN APPOINTMENT 1300 APEX DENTAL
www.apexdentalcentre.com.au


New Medical Centre
WESTMEAD
DOCTORS
Now OPEN!
Shop 6, Ground Floor,
Coles Westmead
We are open 7 days!
Bulk Billing
Male and Female GPs
Psychologist
Physio
Podiatrist
Dietitian
Specialists
Ph: 9687 4000

